epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 89 | శనివారం | 10.08.2024



# అర్హులందరికీ రుణమాఫీ

జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ స్థాయి రైతులతో సమీక్ష

పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

అర్హులైన రైతులందరికీ రుణమాఫీ అందించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో రైతు రుణమాఫీలో పలు కారణాలతో చెల్లింపులు జరుగని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ స్థాయి రైతులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, బ్యాంక్ అధికారులు, జిల్లా అధికారులతో కలెక్టర్ అధ్యక్షతన సమీక్షించారు. - జనగామ, మన చౌరాస్తా

2లో..



కళాక్షేత్రం పనులు

## పూర్తి చేయాలి

- హనుమకొండ కలెక్టర్ ప్రవీణ్య

3లో..

పర్యావరణాన్ని

## పరిరక్షిద్దాం

- వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా

2లో..





దోపిడీ దారులారా

## దేశం వీడి వెళ్లండి

- రైతు సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన

2



జనగామ పోలీసుల

## తీరు మారాలి

- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

3



హిందువులపై దాడులు

## అరికట్టాలి

- జనగామలో క్యాండిల్ ర్యాలీ

3

General News

# అర్హులందరికీ రుణమాఫీ

- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా
- స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ స్థాయి రైతులతో సమీక్ష
- పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**జనగామ, మన చౌరాస్తా :** అర్హులైన రైతులందరికీ రుణమాఫీ అందించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో రైతు రుణ మాఫీలో పలు కారణాలతో చెల్లింపులు జరుగని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ స్థాయి రైతులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, బ్యాంక్ అధికారులు, జిల్లా అధికారులతో కలెక్టర్ అధ్యక్షతన సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతు రుణమాఫీ విషయంపై మల్కాపూర్‌లో 3 వేల మందికి పైగా రైతుల సమస్య పరిష్కరించడం జరిగిందన్నారు. అదే విధంగా లింగాలఘణపురం మండలంలోని ఎనిమిది గ్రామాల రైతులు కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కెనరా, యూనియన్ బ్యాంక్ లలో ఏర్పడిన సమస్యలను కలెక్టర్ దృష్టికి తేగా సంబంధిత బ్యాంక్ అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆధార్ నంబర్‌తో సొసైటీల వద్ద తీసుకున్న రుణాలతో ఏర్పడిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ మూడో విడత రుణమాఫీ లోపే సమస్య పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ భూములు అంగుళం కూడా ఆక్రమణకు గురి కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని చెరువులోని శిఖం భూములకు కూడా బౌండరీలు ఏర్పాటు చేయాలన్నారు. త్వరలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ గృహాలు నిర్మించ తలపెట్టినందున అధికారులు అందుకు అనువైన స్థలాలను గుర్తించాలని అదేవిధంగా నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ భవనాలకు స్థలాలను కేటాయింపు చేయాలన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ మండల కేంద్రంలో పార్కు మోడల్ మార్కెట్ నిర్మాణాలకు స్థలం కేటాయించాలన్నారు. కోర్టు కేసులలో ఉన్న భూముల సమస్యలను కూడా పరిష్కరించవలసిన అవసరం ఉందన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేశ్ కుమార్, రెవెన్యూ అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు కొమరయ్య, వెంకన్న, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## దోపిడీ దారులారా
# దేశం వదిలి వెళ్లిపోండి

- వ్యవసాయ రంగాన్ని, కార్మిక చట్టాలను కాపాడుకుందాం
- రైతు సంఘాల ఆధ్వర్యంలో ధర్నా

**వరంగల్, మన చౌరాస్తా:** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ క్విట్ ఇండియా డే సందర్భంగా దేశవ్యాప్తంగా నిరసన తెలియజేయాలని సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల జాతీయ సమన్వయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం నగరంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో కార్మిక రైతు సంఘాల నాయకులు ధర్నా చేసి నిరసన తెలిపారు. దాదాపు అరగంట సేపు జరిగిన ఈ ధర్నా కార్యక్రమంలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి, కార్మిక సంఘ నాయకులు గంగుల దయాకర్ అధ్యక్షత వహించగా రైతు కార్మిక సంఘాల నాయకులు ప్రసంగించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 2018 సంవత్సరం నుండి రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నదని, ఫలితంగా వారు హక్కులు ఉపాధి కోల్పోతున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా జరిగిన రైతు, ఉద్యమానికి తలొగ్గి నాయకులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, రైతు వ్యతిరేక నల్ల చట్టాలు రద్దు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయలేదని వారు విమర్శించారు. 44 కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్లు గా మార్చి కార్మిక హక్కులను, హరించిందని ఈ దేశ బడా కార్పొరేట్ దోపిడీదారులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నదని వారు ఆరోపించారు. వ్యవసాయ రంగాన్ని బడా కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్నదని, విదేశీ కార్పొరేట్ శక్తులకు పన్ను రాయితీని ఇస్తున్నదని వారు మండిపడ్డారు. వ్యవసాయ పరిశోధనలకు అమెజాన్, సిన్జెంటా, బేయర్ లాంటి సంస్థలతో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్, కార్మిక రైతు సంఘాల నాయకులు సోమిడి శ్రీనివాస్, రాచర్ల బాలరాజు, గన్నారపు రమేష్, ముక్కెర రామస్వామి, నర్రా ప్రతాప్, గోనే కుమార స్వామి, సాగర్, దామెర కృష్ణ, బాబురావు, ఐలయ్య, ఎం.డీ.ఇస్మాయిల్, రవి యాదవ్, ఇనుముల శ్రీను, ఓదెల రాజయ్య, దామెర కృష్ణ, రాజనర్సయ్య, ఎండీ. యాకూబ్, బరపటి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణాన్ని
# రక్షించుకుందాం

- వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా

**వరంగల్, మన చౌరాస్తా:** మొక్కలను నాటి పర్యావరణాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై వుందని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ కార్యాలయములో ఆర్మడ్ రిజర్వ్ విభాగం పోలీసుల ఆధ్వర్యంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరై పోలీస్ పరేడ్ మైదానం పరిసరాల్లో తొలి మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా గ్రామాలలో పరిశుభ్రత, పచ్చదనం పెంపొందించేందుకు ఐదు రోజుల పాటు స్వచ్ఛదనం పచ్చదనం చేపట్టిందన్నారు. ప్రభుత్వ అధికారులతో పాటు ప్రజలు భాగస్వాములు కావాలని ప్రతి ఒక్కరు తాము నివాసం వుంటున్నా ప్రాంతంతో పాటు తాము పని చేసే పనిచేసే ప్రదేశాల్లో కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పర్యావరణ పరిరక్షణ కోసం ముమ్మరంగా మొక్కలను నాటలని సూచించారు. కార్యక్రమంలో అదనపు డీసీపీలు సంజీవ్, సురేష్ కుమార్, ఏసీపీలు అనంతయ్య, విజయ్ కుమార్, ఆర్. ఐలు స్పర్జన్ రాజ్, శ్రీనివాస్, శ్రీధర్, చంద్రశేఖర్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు శోభన్, ఆర్మడ్ రిజర్వ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థుల్లో మానవ సంబంధాలను
# పెంపొందించాలి

**వరంగల్, మన చౌరాస్తా :** నేటితరం విద్యార్థుల్లో మానవ సంబంధాలను పెంపొందించాలని ప్రిన్సిపాల్ సంఘం సురేష్ అన్నారు. శుక్రవారం వరంగల్ హంటర్ రోడ్‌లోని శ్రీచైతన్య పాఠశాలలో నిర్వహించిన ఫ్యామిలీ డే లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పిల్లల్లో అమ్మమ్మ, నానమ్మ, తాతయ్య లాంటి సంబంధాలను చిన్న వయసులో నుంచే నేర్పిస్తే వారిలో మానవ సంబంధాలను పెంపొందుతాయని తెలిపారు. పాఠశాల సెలవుల్లో పిల్లలను అమ్మమ్మ నాన్నమ్మ తదితర బంధువుల ఇంటికి తీసుకెళ్లి వారి యొక్క ప్రాధాన్యతను చెప్పే బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. అనంతరం చిన్నారుల నృత్య ప్రదర్శన పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం రాజేశ్వర్ రెడ్డి , కోఆర్డినేటర్ శివ కోటేశ్వరరావు, సరిత, కళ్యాణి, డీన్ రంజిత్, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

Local News



# కళాక్షేత్రం పనులు ఇన్‌టైంలో పూర్తి చేయాలి

■ **హనుమకొండ కలెక్టర్ పి.ప్రావీణ్య**

**హనుమకొండ, మన చౌరాస్తా:** కాళోజీ కళాక్షేత్రం పనులను నిర్ణీత గడువులో పూర్తి చేసేందుకు ఆయా శాఖల అధికారులు నిమగ్నమై సత్వర చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలో శరవేగంగా రూపుదిద్దుకుంటున్న కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులను హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులు జరుగుతున్న కాళోజీ కళా క్షేత్రంలోని ఆడిటోరియం, పెయింటింగ్, టైల్స్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్, ఫ్యాబ్రికేషన్, ఆర్ట్ గ్యాలరీ, తదితర అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించి వాటి పురోగతికి సంబంధించిన వివరాలను కుడా, ఆర్ అండ్ బీ, ఇతర శాఖల అధికారులతో పాటు నిర్మాణ సంస్థ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలని అన్నారు. వాటర్ ట్యాంకులు, వాటికి సంబంధించిన పనులను పకడ్బందీగా చేయాలన్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. నిర్మాణ పనులకు సంబంధించి వాటి పురోగతి వివరాలను తనకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కుడా పిఓ అజిత్ రెడ్డి, ఇతర శాఖల అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



## జనగామలో క్యాండిల్ ర్యాలీ

**జనగామ, మన చౌరాస్తా :** బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ జనగామ పట్టణంలో శుక్రవారం క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. నెహ్రూ పార్క్ నుంచి జనగామ చౌరస్తా వరకు ఈ ర్యాలీ కొనసాగింది. 'హిందువు మేలుకో నిన్ను నువ్వు రక్షించుకో' అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో బజరంగ్ దల్, హిందు వాహిని, విశ్వహిందూ పరిషత్, బీజేపీ నాయకులు, హిందు దేవాలయాల పరిరక్షణ సమితి నాయకులు పాల్గొన్నారు.

# 'సుంకిశాల' నష్టం గుత్తేదారుదే

**– మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

**నల్లగొండ, మన చౌరాస్తా :** సుంకిశాల ఘటన చిన్నదని, నష్టం కూడా తక్కువేనని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. ప్రాజెక్టుకు జరిగిన నష్టాన్ని గుత్తేదారు భరిస్తారని, ప్రజలకు, ప్రభుత్వానికి ఎలాంటి నష్టం లేదని చెప్పారు. హైదరాబాద్‌కు తాగునీరు అందించే సుంకిశాల ప్రాజెక్టు వద్ద నిర్మాణంలో ఉన్న పంప్‌హౌస్ నీట మునిగిన సంగతి తెలిసిందే. ఆ ప్రాజెక్టును మంత్రులు ఉత్తమ్, తుమ్మల నాగేశ్వరరావు, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం ఉత్తమ్ మాట్లాడుతూ.. టన్నెల్ ముందు భాగంలో నిర్మాణంలో ఉన్న గేటుతోపాటు రక్షణ గోడలోని ఒక ప్యానెల్ కొట్టుకుపోయిందని, ప్రాజెక్టు పూర్తి చేసేందుకు మరో 2 నెలల అదనపు సమయం పడుతుందన్నారు. "ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును ఎట్టిపరిస్థితుల్లోనూ పూర్తి చేస్తాం. డిండి ఎత్తిపోతల పథకం కూడా పూర్తి చేస్తాం. సుంకిశాల పనులు భారాస హయాంలో జరిగాయి. ఈ ఘటన సోషల్ మీడియా ద్వారానే ప్రభుత్వానికి తెలిసింది. వెంటనే ప్రభుత్వం స్పందించింది. వాటర్ వర్క్స్ సిబ్బంది విచారణ చేస్తున్నారు. సీఎంతో చర్చించి తీసుకోవాల్సిన చర్యలపై నిర్ణయిస్తాం" అని ఉత్తమ్‌కుమార్ తెలిపారు.



# సీపీని కలిసిన సీఐ, ఎస్సై

**వరంగల్, మన చౌరాస్తా :** జనగామ రూరల్ సర్కిల్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ రెడ్డి, చిల్పూర్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన నవీన్ కుమార్ శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను మర్యాదపూర్వకంగా కలిశారు.





# పోలీసుల తీరు మారాలి

**– జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

జనగామ, మన చౌరాస్తా : జనగామ పోలీసులు తమ తీరు మార్చుకోవాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో ఇటీవల న్యాయవాద దంపతులపై జరిగిన పోలీసుల దాడిని ఖండిస్తూ లాయర్లు దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే. శుక్రవారం ఆ దీక్షకు ఎమ్మెల్యే పల్లా మద్దతు తెలిపారు. న్యాయవాదులపై పోలీసులు దాడి చేయడం దారుణం అన్నారు. పోలీసులు ప్రజల కోసం పనిచేయాలని, దాడికి పాల్పడిన సీఐ, ఎస్సైలను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

# గ్రామాలు స్వచ్ఛదనం.. పచ్చదనంతో ఉండాలి

**వరంగల్, మన చౌరాస్తా :** గ్రామాలు, పట్టణాలు పచ్చదనం పరిశుభ్రతతో కూడుకుని ఉండేలా స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నదని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వర్ధన్నపేట శాసనసభ్యులు కెఆర్.నాగరాజ్ అన్నారు. శుక్రవారం వరంగల్ మహా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ పరిధిలోని 56వ డివిజన్ వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ వద్ద నిర్వహించిన స్వచ్ఛదనంపచ్చదనం కార్యక్రమంలో భాగంగా వరంగల్ నగర మేయర్ సుధారాణి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే, స్థానిక కార్పొరేటర్ సునీల్ కుమార్, అధికారులు, విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు. స్వచ్ఛదనంపచ్చదనం పై ర్యాలీగా ముందుకు సాగారు. ఫిల్టర్ బెడ్ వద్ద రోడ్డు డివైడర్ మధ్యలో మేయర్, ఎమ్మెల్యే, కలెక్టర్, కమిషనర్ లు విద్యార్థులు, మహిళలతో కలిసి సెంట్రల్ మీడియన్ లలో మొక్కలు నాటారు. అనంతరం మేయర్ సుధారాణి మాట్లాడుతూ.. వనమహోత్సవం లో భాగంగా జిడబ్ల్యూ ఎంసీ పరిధిలో 11 లక్షల మొక్కలు నాటే లక్ష్యంతో ముందుకు వెల్లుతున్నామని అన్నారు. ఈరోజు 6 ప్రదేశాల్లో సామూహిక మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ రోడ్ సెంట్రల్ మిడియన్ లలో 2వేల మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు మేయర్




తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, మహిళలు, విద్యార్థుల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే కార్యక్రమం విజయవంతం అయిందని అన్నారు.

వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు మాట్లాడుతూ చెట్లతోనే మానవ మనుగడ ముడిపడి ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మొక్కలు నాటాలన్నారు. చెట్లతోనే స్వచ్ఛమైన గాలి, స్వచ్ఛమైన ఆరోగ్యం, స్వచ్ఛమైన నీరు లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రెండు మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. కాలుష్యం ఎక్కువైపోతున్న ఈ రోజుల్లో కాలుష్య నివారణకు తప్పనిసరిగా మొక్కలు నాటాలన్నారు. పలు రాష్ట్రాలలో నూతన నివాస గృహాలను నిర్మించుకోవాలంటే ముందుగా చెట్లను పెంచాలనే నిబంధనలు ఉన్నాయని.. గ్రేటర్ వరంగల్ పరిధిలో కూడా ఇలాంటి నిబంధనలు తీసుకురావాలని సూచించారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలన్నారు.



హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా రెండు వేల మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు, విద్యార్థులు కూడా భాగస్వాములయ్యారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిడబ్ల్యూ ఎంసీ సిఎంహెచ్ ఓ డాక్టర్ రాజేష్, హార్టికల్చర్ అధికారి రమేష్, సిటీ ప్లానర్ శైలజ, డెప్యూటీ కమిషనర్ ఆర్ అండ్ బీ ఈఈ సురేష్, బాబు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, ఆర్ అండ్ బి, అటవీ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**భూపాలపల్లి, మన చౌరాస్తా:** మొక్కలు పెంచడం వల్ల సహజంగానే ప్రకృతి వరప్రసాదంగా మనమంతా ఉచితంగా స్వచ్ఛమైన ఆక్సిజన్ ను పొందవచ్చు అంటూ స్వచ్ఛదనం పచ్చదనం అందరి సామాజిక బాధ్యత అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం భూపాలపల్లి పట్టణంలోని ఎల్ బీ నగర్లో నిర్వహించిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. మొక్కలను నాటి, నీరు పోశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... స్వచ్ఛమైన పర్యావరణాన్ని యథావిధిగా ముందు తరాలకు అందించాలని, పచ్చదనం, పరిశుభ్రతతో గ్రామాలు, పట్టణాలు విరాజిల్లినప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఆరోగ్యవంతమైన గ్రామాలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తోందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి వద్ద, పాఠశాలల చుట్టుపక్కల, కార్యాలయాల వద్ద, పొలాల వద్ద, ఖాళీ స్థలాల్లో, రోడ్ల వెంట మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని సూచించారు. మొక్కలు నాటడం వల్ల కాలుష్యం తగ్గడంతో పాటు వర్షాలు విరివిగా కురిసి పాడి పంటలతో అందరూ సుఖసంతోషాలతో జీవిస్తారని ప్రకృతిని ప్రేమించడం, ప్రకృతితో కలిసి జీవించడం అలవాటు చేసుకోవాలని అన్నారు. అనంతరం భూపాలపల్లి మొయిన్ రోడ్డు నుండి వంద పడకల ఆసుపత్రికి వెళ్ళే రోడ్డు ను ఇటీవల రూ.30 లక్షలతో సీసీ రోడ్డు వేయగా, అట్టి రోడ్డును ఎమ్మెల్యే టెంకాయ కొట్టి, శిలాఫలకం ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

WANTED విలేకరులు కావలెను

www.manachourasta.com

మన చౌరాస్తా

The Complete News way

'మన చౌరాస్తా' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.




సెల్ : 9676400812

# మన చౌరాస్తా

02.08.2024 శుక్రవారం


## అదరగొట్టిన మిల్కీ బ్యూటీ

**మన చౌరాస్తా, సినిమా :** టాలీవుడ్ హీరోయిన్ తమన్నా ప్రస్తుతం చేతినిండా ప్రాజెక్టులతో చాలా బిజీగా ఉంటుంది. తెలుగుతోపాటు అటు హిందీలోనూ వరుస ఆఫర్స్ అందుకుంటుంది. వెండితెరపైనే కాకుండా ఓటీటీలోనూ సత్తా చాటుతుంది. ఓ వైపు కథానాయికగా.. మరోవైపు లేడీ ఓరియెంటెడ్ చిత్రాలతోపాటు వెబ్ సిరీస్ అంటూ తెగ హడావిడి చేస్తున్న తమన్నా.. ఇప్పుడు మరోసారి స్పెషల్ సాంగ్ అదరగొట్టేసింది. ఇన్నాళ్లు తెలుగులో పలు సినిమాల్లో స్పెషల్ సాంగ్స్ ద్వారా అలరించిన తమన్నా.. కేజీఎఫ్, జైలర్ వంటి హిట్ చిత్రాల్లో స్పెషల్ సాంగ్స్ అదరగొట్టింది. ఇప్పడు బాలీవుడ్ మోస్ట్ అవైటెడ్ మూవీ స్త్రీ 2లో మిల్కీబ్యూటీ గెస్ట్ అప్పీరియన్స్ ఇచ్చింది. తాజాగా స్త్రీ 2 నుంచి తమన్నా స్పెషల్ సాంగ్ రిలీజ్ చేయగా.. అందరి దృష్టిని ఆకర్షించింది. ఇందులో తమన్నా డాన్స్ చూసి అడియన్స్ ఫిదా అవుతున్నారు. బాలీవుడ్ బ్యూటీ శ్రద్ధా కపూర్, రాజ్‌కుమార్ రావ్, అపరశక్తి ఖురానా, అభిషేక్ బెనర్జీ, పంకజ్ త్రిపాఠి ప్రధాన పాత్రలు పోషించిన ఈ చిత్రం ఆగస్ట్ 15న విడుదల కానుంది. 2018లో వచ్చిన సూపర్ హిట్ స్త్రీ సినిమాకు సీక్వెల్ గా ఈ మూవీని రూపొందించారు. స్త్రీ సినిమాలో బీటౌన్ బ్యూటీ నోరా ఫతేహి స్పెషల్ సాంగ్ చేయగా.. ఇప్పుడు ఆ సీక్వెల్‌లో తమన్నా భాటియాకు అవకాశం వచ్చింది. అమర్ కౌశిక్ ‘స్త్రీ 2’ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఈ చిత్రానికి దినేష్ విజన్ నిర్మాతగా వ్యవహరించగా.. కొన్ని రోజులుగా ప్రమోషన్స్ భారీగా జరుగుతున్నాయి. ఆరేళ్ల క్రితం స్త్రీ సినిమా సూపర్ హిట్ కావడంతో స్త్రీ 2పై మరింత హైప్ పెరిగింది. ఇప్పటికే రిలీజ్ అయిన టీజర్, ట్రైలర్ మూవీపై మరిన్ని అంచనాలు పెంచగా.. ఇప్పుడు విడుదలైన స్పెషల్ సాంగ్ ఆకట్టుకుంటుంది. యూట్యూబ్ లో మిలియన్స్ కొద్దీ వ్యూస్ రాబట్టింది. గతంలో జైలర్ సినిమాలోని తమన్నా చేసిన కావాలయ్యా పాట కూడా సూపర్ హిట్ అయిన సంగతి తెలిసిందే.

ఆగస్టు 31లోగా

# సీఎంఆర్‌ను పూర్తి చేయాలి